పట్టాభిరామ శతకము

శుభమస్తు.

పట్టాభిరామశతకము.

రామాయణ కథా సంగ్రహము.

సీ॥ శ్రీజానకీమనోరాజీవమార్తాండ కౌసల్యాగర్భసాగరశశాంక। త్రి
శిరమారీచాది త్రిదశారి సముదయమదకాల జీమూతవిదితపవన। ము
నిసతీశాపవిమోచనపాదాబ్జ పావనచారిత్ర పద్మనేత్ర । హరశరాసన
భంగ వరపతంగతురంగ పంక్తికంధరగర్వాపవనభుజగ । జలధరశ్యామ
శత్రుసంచయవిరామ। పరమకళ్యాణ నిర్జితపరశురామ । వరగుణస్తోమ
శ్రీపైడిపాడధామ। రాజసుత్రామ పట్టాభిరామనామ॥ ౧.

వసుధలో శ్రీపైడిపాడనివాసుండు ఘనయశోయుతుండైన గార్గ
పాటి। నారాయణామాత్యనందనుండగు పెద్దిరాజాఖ్యుండొకనాటి రా
త్రివేళ । బవళించియుండి స్వప్నంబున శ్రీరామ మందిరమందు సింహాం
దదాను। శ్రీమీర బట్టాభిరామయంచును నొక్క శతకంబు జదివినగని
చెలంగి । మేలుకొని రాము నెదలోన గీలుకొల్పి । వరగమునాడు నా
తోడ బల్కెనిట్లు । వరగుణస్తోమ శ్రీపైడివాడధామ। రాజసుత్రామ ప
ట్టాభిరామనామ॥ ౨.

తోలేటివంశాబ్ధితుహినాంశు వైనట్టి భాగేశ్వరునకు సుబ్బమకు
నగ్ర । సుతుడనై రసికుడౌ సూర్యనారాయణమంత్రి కగ్రజుడనై మహి
జనించి । ధారుణిలోన సీతారామయాఖ్యచే పిలువబడి యాంధ్రకవిత్వ
మందు। పరిచయుండవుగాన బట్టాభిరాముని కథనొక్క శతకంబు గా
రచింపు। మనివచింపంగ సంతసమందినేను। బోల్పగా స్వప్నసత్యంగ బూ
నుకొంటి। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ। ౩.

వనజసంభవుపాదవనజంబులకు మ్రొక్కి వనజనాభునకు వందన
మొనర్చి। శంకరు గీర్తించి శారదాంబను గొల్చి హరిరాణి గొనియాడి
గిరిజ బొగడి। సూర్యచంద్రక్షితిసుతసౌమ్యగురుశుక్రశనిరాహుకేతుల
వినుతిజేసి। గణనాథునకుభక్తి బ్రణమిల్లి గురుపాదకమలంబులెదనిల్పి క
వులకెరగి। తావకాంకితముగ సుధాధారలొలుక। సీసశతకం బొనర్చె
ద జిత్తగింపు। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౪.

దశరథపుత్ర సుందర పద్మదళనేత్ర పాకారిమిత్ర సీతాకళత్ర। స
ర్వలోకాధార సాగరగంభీర నగరాజనిభధీర నిగమసార। దిననాథసుత
పాల దితిజాటవీకీల జనకసుతాలోల కనకచేల। మనసిజాయుతరూప మ
హితబలాటోప వనజాక్షకులదీప వరకలాప। భక్తజనమునయమునువభూజ
భానుతేజ। వివిధసతతగణంబుపోషవిగతదోష। వరగుణస్తోమ॥ ౫.

బాలకాండము.

భానుశీతలమంగు దశకంఠఘటకర్ణముఖదానవులు గర్వమున
సురాళి నొందితాపసుల బాధించి సౌరాంగనాసంచయమును జెరనుం
చి యుండ। భంగంబు లొనరించి పంక్తికంఠులు పనుపుంచి భూలోకమున ద
మకెదురులేక। వనజాక్షుడిచ్చిన వరగర్వమునదిగ్గి పలుదోషములతోడ కార్య
ములనొనర్ప। దేవతాసకలమ్ము రావణవధకుసై ముందు సుకోరి వైకుం
ఠమునకు జనిరి। వరగుణస్తోమ॥ ౬.

హరిసిగ్గు నిసర్గసురలతో సభనందు సాష్టాంగమొనరించి స
న్నుతించి। పౌలస్త్యులొనరించు బాధ తెలియించ హరివారికిట్లను భయముడి
ంచ్చె। భువిలోన దశరథభూపాలునకు నేను బుత్రచతుష్కమై పుట్టువాడ।
మీరలంశములతో మేదినీతలమందు సమసితెల్లను గపులై జనింపు।
ఇందిరాదేవి సీతనా నిల జనించు నప్పుడా క్రూరదనుజుల నణతు ననియె।
వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౭.

శ్రీవరుం డానతిచ్చినయుపాయంబున కంభోజసంభవుం డమరవ
రుడు। మొదలైనసురలెల్ల ముదమంది తమ్మి యోగంబున భువిలోనగల

సమస్త। వనుల శైలంబుల వానరభల్లూకసముదయంబై మహాశ్చర్యమొ
ప్ప। సత్వసంపన్నులై జనియించి కామరూపంబులుగల్గి ప్రభాకరోప।
మానులై కార్తికేయసమానశౌర్య। ధుర్యులై యుద్భవించి రవార్యము
గను। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౮.

భానువంశక్షమాపతియైన దశరథుజాయాత్రితయగర్భజలనిధు
లను। లలిమీర శ్రీరామ లక్ష్మణభరతశత్రుఘ్న నామముల బొందు
గ జనించి। వేదవేదాంగకోవిదులై ధనుర్వేదధర్మశాస్త్రాదివిద్యలు గ్ర
హించి। సామజతురగశిక్షాక్రమంబులెఱింగి యుపనీతులగుచు గురోప
దిష్ట। కర్మ లొనరింపుచుండ నక్కౌశికముని। యొకదినంబున వచ్చె న
యోధ్య జేర। వరగుణస్తోమ॥ ౯.

మునిరాగ దశరథజననాయకుం డంత సకలభృత్యామాత్యస
హితుడగుచు। నెదురుగాఁ గొంతదవ్వేగి మౌనీంద్రుని వెంట దోడ్కొనివ
చ్చి వినయమొప్ప। నర్ఘ్యపాద్యము లిచ్చి యర్హాసనంబునం దాసీను
గావించి హస్తయుగము ఫాలంబునం జేర్చి భక్తిదీపింపంగ మ్రొక్కి మహో
త్సాహమున మునీంద్రు। గాంచి మదిలోన గుతుకమగ్గలముగాగ। బల్కె
నీరీతి వినయసంభాషణముల। వరగుణస్తోమ॥ ౧౦.

గాధినందన మామకగృహము నీరాకచే బవిత్రంబయ్యె క్షితిని నే
ను। ధన్యుండనైతి సంతసమొప్పమీరు నాకడకు విచ్చేసిన కారణంబు।
దయ నెఱింగింపుడీ తప్పకుండ నొనర్తు ననగ సంతసమంది మునివరుండు। జ
ననాథుతోడ నిట్లనియె నోభూమీశ వినుము నే వచ్చిన విధము నీకు। వి
వరముగ విన్నవించెద నవధరింపు। మనుచు జెప్పంగ దొడగె నమ్మునివ
రుండు। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౧౧.

జననాథ నేనొక్క జన్నం బొనర్పగా గడగితి దాని విఘ్నంబొన
ర్ప। నీచాత్ములైన మారీచసుబాహ్వాది దానవవీరు లుద్దండులగుచు। గా
చుచు నున్నారు గావున మత్క్రతురక్షణార్థంబు శ్రీరామచంద్ర। సౌమి
త్రులనుబంపు జన్నంబు తుదముట్టు నిందుకించుక సంశయింపవలదు। త్వ

రగఁబంపు మటన్న నా దశరథుండు। మదిని దిగులొంది పల్కె సన్మౌని తోడ। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౧౨.

ఓమహానివర్య శ్రీరామలక్ష్మణు లతిబాల్యులు శరముచాపంబు నందు। సంధింపలేరు రాక్షసుల నెట్లు వధింప జాలుదు రిదిగాక సమర మెపుడు। గన్నులతో నైన గాంచియుండగ లేదు కావున నిప్పుడు మీ వెనుకను। సైన్యంబుతోడ నే జనుదెంచి యజ్ఞరక్షణ జేతు ననగ నాగాధిసుతుడు। మందహాసంబు జేసి యా మహానవేంద్రు। గాంచి వచియించె నీరీతి ఖండితముగ। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౧౩.

రాజశేఖర యజ్ఞరక్షణం బొనరింప నిలరామలక్ష్మణేశులకు దప్ప। నోరు లెవ్వారికి నైన గోరరాదు నీపుత్త్రు పుచ్చకయున్న నిప్పుడ శపింతు। ననగ నా దశరథజననాయకుడు మహాభయచిత్తుడై మారుపల్కనోడి। ఘనుడైన యవ్వసిష్ఠుని దిక్కు జూడంగ నతడు త్రికాలజ్ఞుడగుట జేసి। వేడ్క దశరథమేదినీవిభుని గాంచి। విమలమతి నిట్లు కపురహాస్యముగ బల్కె। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౧౪.

రాజేంద్ర వినుము శ్రీరామచంద్రుం డాదినారాయణుడుగాని నరుడుగాడు। బ్రహ్మచే బ్రార్థింప బడి రాక్షసులదుంప నవనిలో మనుజుడై యవతరించె। నిదినిక్కువంబింక నీ కౌశికుని వెంట సౌమిత్రితోడ శ్రీరామచంద్రు। బంపుమాతని కేమి భయము లేదని యుపదేశమిచ్చిన ధారుణీశుడలరి। కౌశికుని జూచి మీ యాజ్ఞ గడువ నెంత। వాడనని పల్కె నపుడు భూవల్లభుండు। వరగుణస్తోమ॥ ౧౫.

గుహుడానతిచ్చిన తెఱగున దశరథక్ష్మాపతి నిన్ను లక్ష్మణుని బంప। బాణాసనంబులు తూణీరములు దాల్చి మందహాసముఖారవిందులగుచు। జననీజనకపాదవనజంబులకు మ్రొక్కి వేడ్క నరుంధతీవిభున కెరగి। కౌతూహలం బొప్ప గౌశికు వెనువెంట నరిగి యాతపోధనుని యజ్ఞవాటి। జేరనే తేర నమ్మునిశేఖరుండు। బ్రీతి నినుగాంచి పల్కె సీనేశిగాను। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥

అవనీశతనయ నే సవనదీక్ష వహింతు నీవునీతమ్ముడు చేవమీఱ।
రాక్షసవరులిందు రాకుండఁగాగాచి యుండుండనుచు నయ్యోగివరుడు।
మునులతో ఋత్విక్సమూహంబుతోఁడదా హోమంబు సేయుచు నున్న
తరిని। దాటకయనెడి నిశాటిదా ఘోరరూపంబుతోరాగ జాపంబునం
దు। బెడిదమగుబాణమొక్కటి తొడిగి దాని। శిరము ధర గూల్చితివి
కాదెసురలువొగడ। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౧౭.

పరువడియపుడు సుబాహుమారీచాది త్రిదశారులగణితదివ్యశ
స్త్ర। వరములుదాల్చి భాస్వద్రత్నభూషణభూషితులై మహాభీషణము
గ। వచ్చినిన్నోదువంగ నచ్చెరువొప్ప విల్లెక్కిడిబల్తూపు లొక్కమొగి
ని। వెసనేసి తత్సైన్యవిసరంబునుగ్గాడి వారక ఘనమైనమారుతాస్త్ర।
మేయ మారీచుడప్పుడు తోయరాశి। బడి సజీవితుడై భీతి బరచె గాదె।
వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౧౮.

తివిరి సుబాహుని దీవ్రబాణములచే శమనుపీటికిబుచ్చ జన్నమ
పుడు। మునిపతినిర్విఘ్నముగ నొసర్చి ప్రమోదమానమానసుడయి
మరియమోఘ। దివ్యాస్త్రచయ ముపదేశమిచ్చి కుతూహలంబున మి
థిలాపురంబునకును। నినులక్ష్మణుని దోడికొనుచునేగుచునుండ మార్గ
మధ్యంబున మౌనిసతికి। శాపమోక్షణమొనరించి జనకపురికి। నేగుదెం
చితి వప్పుడయ్యోగితోడ। వరగుణస్తోమ॥ ౧౯

లక్ష్మీసరోజాక్షి లంకాపురంబందు దమ్మిపూవున బుట్టి దశము
ఖునకు। గన్పింపగా బంక్తికంఠుండు శంకించి విబుధాజ్ఞ నామెను బెట్టె
నుంచి। జలనిధిలోవైవ జయ్యననాపెట్టె నెట్టననీవల గట్టుజేరి। క్రమము
గానది మహీగర్భమందున జొచ్చి యుండంగ మిథిలేశు డొక్కనాడు।
జన్నమొనరింప భూమిని దున్నబనుప। కంగుమని మందసంబు నాగట
నుదాకె। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౨౦.

హాలికులెల్ల నత్యద్భుతచిత్తులై మెల్లన నాపెట్టె బెల్లగించి। జన
కుని కర్పింప ఘనమోదమునదాని తెరచి చూడగ నందు మెఱపుతీగ।

లీల బ్రకాశించు బాలిక నీక్షించి ప్రేమచేగొనిచని పెంచుచుండ। బాలి
కామణి శుక్లపక్షసుధాకరు చందంబుగా వృద్ధి బొందుచుండ।నప్పుడబ్బా
లికకు వివాహం బొనర్ప। తనమనంబున దలచె నాజనవిభుండు। వరగుణ
స్తోమ శ్రీపైడివాడధామ॥ ౨౧.

ఒప్పుగా దనయింట నున్న శంభునిశరాసనమెక్కు వెట్టిన ఘనబ
లునకు। నైదేహినిచ్చి వివాహంబొనర్చెద ననుచు షడ్వాణసంఖ్యాకదే
శ। ములజాటనంపిన ముదమొప్పసర్వరాజన్యులే తెంచ్చిరి జనకపురికి।
శుభముహూర్తమునందు సభజేసి జనకుండు శివుకార్ముకంబు భూధవుల
మ్రోల। నుంచుడనగను పదివేవు రురుబలాఢ్యు। లైనజనములు గొని
వచ్చిరచటికపుడు। వరగుణస్తోమ॥ ౨౨.

ఆశరాసనము సర్వావనీనాథులు గనుగొని యాశ్చర్యకలితుల
గుచు। నటునిటు గదలింప నైనశక్యముగాక నిశ్చేష్టులైయుండ నీవులేచి।
కౌశికుననుమతి గార్ముకంబునుబట్టి యెక్కిడబోవంగ నక్కజముగ। గ్ర
క్కున నక్కార్ముకంబుమధ్యను మూడు ముక్కలుగాగ బల్విక్షసంబు।
జెందిరాసభగల నృపు లందరపుడు। పూనిగురిపించి రమరులుసూనవృ
ష్టి। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౨౩.

సంతోషమొప్ప నాజనకమహారాజు మానితో రామలక్ష్మణులు
వచ్చి। సవనంబుగాచుట వివిధాసురావలి నొంచుట మిథిలకేతెంచు
చుండి। ఘనశిలమైయున్న గౌతమసతిశాపమోక్షం బొనర్చుట మోద
మలర। గంగాధరునిచాపభంగం బొనర్చుట భూమిజయగుసీత రామున
కును। ముదముతోనీయదలచుట మొదలు వార్త। లెల్ల దశరథునకు
వ్రాసె నుల్లమలర। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౨౪.

వలనొప్ప జనకుండు వ్రాసినశుభలేఖ విశదంబుగా జూచి దశర
థుండు। బంధుమిత్రామాత్యభామినీసహితుడై రథతురంగాళితో మి
థిలకరుగ। జనకుండువారల సన్మానమొనరించి ప్రీతిమీరగ నీకు సీతని
చ్చి। తనతనూజాతయై తనరునూర్మిళను సౌమిత్రికినిచ్చి,యూర్మిని వివా

హా। మొనరగావించి మరి తనయనుజనుతల। భరతశత్రుఘ్నులకు నిచ్చె బ్రమదమొప్ప। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౨౫.

ఈరీతి జనకుండు గూరిమి గన్యకాదానంబు లొనరించి తగినమేటి। కానుకలర్పించి ఘనముగా నంపింప బెండ్లికూతుల వెంట బెట్టుకొనుచు। పరువడి సాకేతపురికేగుచుండంగ స్మరభసం బొప్పంగ జామదగ్న్యి। యెదిరింప నాతని మదమడంచి సురాళి వొగడంగ సాకేతనగరమునకు। వెలయగా జేరితివి మహావిభవమొప్ప। గడగెరచియించితిని బాలకాండమిద్ది। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౨౬.

అయోధ్యాకాండము.

దశరథమేదినీతలనాయకుడు నిన్ను। శ్రీమీర బట్టాభిషిక్తుజేయ। మది నూహజేసి సమ్మదమొప్ప నేబదియారు దేశము లేలు ధారుణీశులకు సర్వబంధువులకు శుభలేఖలు ప్రియమార వ్రాసి పంపించి మరియు। నారూఢి బురమలంకారంబు గావింప నుత్తరువిచ్చి శ్రీయుతముగాగ। స్వర్ణదీతోయములు మరి సప్తసాగరోదకంబులు దెప్పించె మోదమలర। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౨౭.

బంధువర్గము బిల్చి భరతశత్రుఘ్నుల నంపించి సకలమహర్షివరుల। గొనిరాగవిప్రుల బనిపిను వేదికల్ నిర్మింపజేసి పన్నీరుమటియు। గస్తూరి చందనకస్తూరికాకుంకుమాదివస్తువు లెల్ల నమర గూర్చి। గాయకపౌరాణికశ్రేణినర్తక నైణిక సత్కవీశ్వరులకెల్ల। వార్తలను వేడ్క నంపించి వసుమతీశు। డతిసముత్సాహమున మది నలరుచుండె। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౨౮.

ఆసమయంబునం దారాజుపత్నియౌ గైకేయికడ దాదిగావసించు।మంథరయనునది మనుజేశు డొనరింప గడగు పట్టాభిషేకప్రయత్న। మెల్ల గన్గొనితనమల్లె పోయినరీతి గదువడి కైకేయి కడకుబోయి। తల్లి రో వినుము నీ ధవుడు నేటిదినంబు శ్రీరాముబట్టాభిషిక్తుజేయ। నిశ్చయ

ముజేసినాడింక నీసుతునకు । నేమిలేదాయె ననిమరి యిట్టులనియె। వర
గుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౨౯.

రామచంద్రునకు నీరాజ్యాభిషేకంబు జేసిన భరతుండు దాసవృ
త్తి । నుండంగవలయు నయ్యుర్విజాపతికడ గావుననిపుడు శీఘ్రముగ నీ
వు। నీపతికడకేగి నీకాతడిచ్చిన వరములిప్పుడువేడ వలయునమ్మ। వలనొ
ప్ప బదునాల్గు వర్షముల్ రాముండు వనవాసమున కొగి జనుట యొక
టి । భరతునకురాజ్యమిచ్చుట పరగనొకటి । కోరుమనిబోధజేసె దా
గూహకమున। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ 3౦.

దాదిమాటలకు సమ్మోదమానసయయి కైకేయి దశరథు గదిసి
పల్కె । నాథమీ రలనాడు నాకిచ్చినవరంబు లిప్పుడు వేడెద దప్పకుండ।
దయసేయుమెట్లన్న దఘవర స్థిరరాజ్యంబు నచ్చుగాభరతుని కిచ్చుటొకటి ।
పరగచతుర్దశాబ్దములు శ్రీరాముని బహుతరాటవులకు బంపుటొకటి।
ప్రకటమొప్పగ నిట్లీవరద్వయంబు । వేడ్కనిమ్మన భూపతి వెరపుజెందె।
వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ 3౧.

కైకేయి జూచి భూకాంతుడిట్లనిపల్కె దరుణిరోయిట్లాడ దగు
నెనీకు। నగ్రజన్మునకు రాజ్యాభిషేకము సేయ ధర్మంబుగాదె యీధరణి
లోన। ధర్మం బెరింగినదానవు నీవిట్టు లనగూడదనగ నవ్వనితవిభుని। గ
నిపల్కెనీవట్లు కావింపకుండిన దేహంబువిడుతు సందియములేక। యనగ
దశరథు డెదలోన నదరి మూరు। పల్కగానోడి ఖిన్నుడై పవ్వళించె। వ
రణగుస్తోమ శ్రీపైడివాడధామ॥ 3౨.

శ్రీరామ నీవుతండ్రికి మొక్కనేతెంచి ఖిన్నుడై పవళించియున్న
వాని । గనుగొని భయమంది కైకేయి నడుగంగ జరిగినచర్యను సరభస
మున। జెప్పిన సంతోషచిత్తుండవగుచును జనకునిబోధించి జనకజాత। స
హితుండవగుచు నాశ్చర్యమొప్పగ వల్కలాంబరంబులుగట్టి యాక్ష
ణంబ । విపినములకేగదలచిన వినిసుమిత్ర। పట్టి మీతోడ దానును బ
యనమయ్యె । వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ 33.

జానకీలక్ష్మణసహితుండవై నీవు వల్కలంబులు దాల్చి పరవిభూతి । యొడలనలంది కెంజడలల్లి ముడిగొల్పి తల్లులకునుబ్రణమిల్లి తండ్రి। కెరగి పౌరజనాళి పురపుర బొక్కంగ పురినిర్గమించి యత్యురుతరముగ। గుతుకమెలర్పంగ గుహుని గన్గొని గంగ దాటి యవ్వల జిత్రకూటమునకు । జేరగా నంత దశరథధారుణీశు। డమితశోకముచే దివి కరిగెనపుడు। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౩౪.

భరతుడయోధ్యకు బరతెంచి జరిగిన వర్తమానము విని వగలబొగిలి। తండ్రికి నపరకృత్యంబులు గావించి తల్లినిదూరి తత్క్షణమునందె। బంధుమిత్రామాత్యవరులతో సింధుర స్యందనహయభట సముదయంబు।గొని శీఘ్రముగ జిత్రకూటంబునకువచ్చి నినుగాంచి నీపదవనజములకు। నెరగి దశరథు మరణంబు నెరుగజేసి। తిరుగవిచ్చేయుమనుచు బ్రార్థించెగాదె। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౩౫.

భరతునిచేదండ్రిమరణంబువిని నీవు సౌమిత్రియును శోకసాగరమున। మున్గియప్పుడు స్నానములుజేసి తండ్రికి నౌర్ధ్వదైహికకృత్యంబు లాచరించి । కైకేయిపుత్రుని గాంచిమేమిప్పుడు పురికిరామిక నీవు బోయిప్రజల। నయమొప్ప బరిపాలనము సేయుమన్నను భరతు డందుల కిష్టపడక తాను । జడలుధరియించి మీతోడ నడవులకును । వెడలివత్తునటంచు బల్కెడినిబల్క। వరగుణస్తోమ॥ ౩౬.

పరమమోదంబున భరతునిబోడగాంచి గురునాజ్ఞ మీరంగగూడదిప్పు । డమరజతుర్దశాబ్దములు మౌనులసేవ లొనరించి వెనుకనయోధ్యకేగు।దెంతునటంచు బోధించియాతడు గోర నీపాదుకలొసంగి నిరుపమాన। వాత్సల్యమొప్పంగ వానికిసెలవీయ భవదాజ్ఞ మీరక భరతుడరిగి। తానుజడలునువల్కముల్ దాల్చి మిగుల। మోదమొప్ప నందిగ్రామమున వసించె। వరగుణస్తోమ॥ ౩౭.

అనుజుండు నీవు నయ్యవనిజాసహితులై చిత్రకూటము బాసి యత్రిమౌని। యాశ్రమంబునకు బో నమ్మునీంద్రుడు బ్రీతినాతిథ్యమొనరిం

పనచటనిలచి। యుండంగననసూయ నిందు వేడుకతోడ ధారుణీసుతకతి
గౌరవమున। దనరపతివ్రతాధర్మంబు లుపదేశమిచ్చిన నాత్రేయునిచ్చ
మీర। ననుజుతో భార్యతోడుత నందునుంటి। కాదె తగనయోధ్యయ
నెడి కాండమిద్ది। వరగుణస్తోమ॥ ౩౮.

అరణ్యకాండము.

మరుచటిదినమందు మౌనీంద్రుచేనాజ్ఞ గొనిదండకారణ్యము
నకువచ్చి। తన్నివాసస్థులౌ తాపసోత్తములచే నాతిథ్యమునుబొంది య
టవిరాధు। జంపి శూర్పణఖ నాసాకర్ణములుగోసి ఖరదూషణాది రా
క్షసులద్రుంచి। పర్ణశాలకువచ్చి స్వర్ణమృగంబైన మారీచుబరిమా
ర్చి మహిజనచట। రావణునిచేత గోల్పడి తావకాను। జన్మతోగూడి
చిత్తంబు చంచలింప। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౩౯.

కోలకులవనుల నికుంజపుంజంబుల గిరిగహ్వరంబుల ధరణిసుత
ను। వెదకుచుజనిచని విహగేంద్రుడగుజటాయువు గాంచి వానిచేనుర్వి
జాత। ననురకులాధీశు డగుదశాస్యుడుగొంచు నేగుచుండగవాని నెది
రితాను। యుద్ధంబొనర్చుట నుద్ధతుడౌ దైత్యవిభునిచే నెరకలు విరుగుట
యును। శీఘ్రగతినంత దైత్యుడు సీతగొంచు। లంకకేగుట వినినీవులక్ష్మ
ణుడును। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౪౦.

ఆజటాయువునకు నగ్నిసంస్కారంబు గావించివానిస్వర్గమున
కనిచి। దనుజుండు జనకజ గొనిపోయెనని యతికోపలజ్జామనస్తాపము లె
డ। బెనగొనగా సోదరుని వెంటదోడ్కొని వనములు దిరుగుచు జనికబం
ధు। డనువాని శాపముక్తునిజేసి శబరికిమోక్షంబొసంగి మీరాక్షణం
బ। పావనంబైన పంపాసరోవరంబు। గాంచితిరిమీర లారణ్యకాండమి
ద్ది। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౪౧.

కిష్కింధాకాండము.

పంపాసరోవరోపవనంబునను విహరింపగా మిమ్ము సుగ్రీవుడప్పు
డు। కనుగొనిభయముచే ననిలపుత్రునిజూచి పల్కెనీరీతి నాభానుసూ

తి। గనుగొంటివేవారి నినచంద్రులనుబోలి యున్నారువీ రెవ్వ రొక్కొజ
డలు। ధరియించినారు హస్తంబుల శరాసనంబులు పట్టిరినాకుజూడ।
వీరలవ్వాలిబంపిన వేషధారు। లనుచుసందేహముదయించె ననివచించె।
వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౪౨.

రవిజునితోడనా పవనజుడిట్లను వారలబరికింప వాలిదూత। ల
నుచుదోపదు నాకు ఘనులగు రాజర్షివర్యులగతి నున్నవారువీరు।
సందేహమేలనే జనివారలెవ్వరో సాకల్యముగవారి చర్యలెల్ల। గనుగొ
నివచ్చెదనని చెప్పి భిక్షుకవేషంబుదాల్చి యావృక్షచరుడు। మిగులవిన
యంబుతోడను మిమ్ముజేరి। భక్తిబ్రణమిల్లి తానిట్లు పల్కెనపుడు। వర
గుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౪౩.

దేవ మీ రెవ్వరో శ్రీవరపార్వతీపతులరీతిగ నున్నవారలిట్లు। జ
డలుధరించి యీయడవులవిహరించు కారణంబెద్దియో కరుణతోడ।
వినిపింపుడంచును వినయంబుతోవేడ గపివరుతోడలక్ష్మణుడుపల్కె। సూ
ర్యవంశాంభోధి సోముడౌ దశరథరాజపుత్రులము శ్రీరాముడాత। డతని
తమ్ముడలక్ష్మణుడందురినన్ను। నయ్యపంపునవచ్చితి మడవికనియె। వర
గుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౪౪.

మరియునిట్లనియె లక్ష్మణుడువాయుజునితో నీరీతివనికిమేమేగు
దేర। ఖరదూషణాదిరాక్షసులు రామునెదిర్చి మిడుతలుదావాగ్నిబ
డినరీతి। నిహతులైరంత నీమిహిరాన్వయాంభోధి చంద్రునిజాయయౌ
జనకసుతను। దశకంధరుడుమహోద్ధతి నెత్తుకొనిపోవ వికలచిత్తముల ని
వ్వీపినమందు। దిరుగుచుంటిమనంగ వానరవరుండు। కటకటంబడిమరి
యు దానిటులబల్కె। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౪౫.

దేవ భానుజుడు సుగ్రీవుడ న్గపిరాజుగలడాతడగ్రజువలనిభీతి। నీ
ఋశ్యమూక మహీధరాగ్రమ్మునందుండె నాతనిసచివుండనేను। వాయు
సూనుడనాంజనేయాహ్వాయుండను మీ తెరంగారయ మిగులవేడ్క।
నాతడునన్నుబొమ్మన్న సంతమ్ముప్ప దావకదర్శనార్థంబిచటికి। వచ్చినా

డనుమీకు నవ్వానజమిత్ర। పుత్రునకుసఖ్యమొనగూడు భూపవర్య। వ
రగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౪౬.

ఇట్టులుచెప్పితా నినసూనుకడకేగి వారకమీసవిస్తారమెల్ల। నె
రిగించియాతని నిమ్ముగాదోడ్తెచ్చి మీసన్నిధినినిల్ప మిత్రజుండు। భక్తి
తోనీపాదపద్మంబులకుమ్రొక్కి శరణుజొచ్చితినన్న బరమముదిత। చి
త్తుడవై వానరోత్తమునాలింగనంబొనరించి ప్రియంబెలర్ప। నచటరమ్య
ప్రదేశమందధివసించి। యుండనీతోడబల్కె మార్తాండసుతుడు। వరగు
ణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౪౭.

శ్రీరామచంద్ర సుస్థిరమానసుండవై వినవయ్యనేజేయు విన్నపం
బు। నాకగ్రజుండును పాకారిపుత్రుండు నగువాలి మిగుల నన్యాయము
గను। నాపత్నిగైకొని నన్నుజంపగడంగ వానితోబోరాడ వశముగాక।
నామంత్రివరులతో నగరంబువెల్వడి ఘనమైన ఋశ్యమూకంబు జేరి।
యుంటినాతడు వెదకుచు నుండునెపుడు। నిన్నగముజేర డోకశాప ము
న్నకతన। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౪౮.

తపనజుడిట్లు విన్నపముజేసిన నతికృపతోడ నప్పుడాకేశవరుని।
గనుగొనిచింతింప గానేలవాలినొక్కమ్మున దున్మిసిన్నాపురంబు। నకు
రాజుజేసెదనకముబోనిడుమంచు నీవానతిచ్చిన నీరజాప్త। సుతుడుసంత
సమంది హితమతి నీపాదవనజంబుల కనేకవందనములు। చేసి కరపద్మ
ములుమోడ్చి శిరమునందు। జేర్చివిన్నపమొనరించె జిత్తమలర। వర
గుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౪౯.

రవివంశదుగ్ధాబ్ధిరాకానిశాకరా వినుమొకనాడు పావనిమొద
లగు। నామంత్రిముఖ్యులా నల్వురుకపులతో లలిఋశ్యమూకశైలంబు
నందు। నేనుండగానొక్క దానవుండురువడి గగనమార్గమున వెక్క
సముగాగ। కలకంఠకంఠి నొక్కతెను రథంబుపైనుంచి దోడ్కొనిపోవు
చున్నతరిని। మగువలనచేలమున దన నగలుముడిచి। సరవినామోలి
నాముూటజారవిడచె। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ ౫౦.

నాతియీరీతిగానగలు జారగనైచి కనుగవయందశ్రుకణము
లొలుక। హా రామ హా లక్ష్మణా రారె కావరే యనిశోకవార్ధిలో ము
నుగుచుండ। నాదైత్యుడురువడి నాసతీమణిగొంచు లంకదిక్కునకేగ శం
కలేక। యాభూషణములు నయ్యాననేను డాచితిననిచెప్పి నీకుసమర్పణం
బు। సేయగాగాంచి మదినీవు చింతిలంగ। ననునయాలాపములదేర్చి
యినజు డనియో। వరగుణస్తోమ॥ ౫౧.

అర్కకులేశ మీ రానతిచ్చినరీతి వాలిజంపితిరేని వసుమతీజ।
నెదుకంగ వానరవీరుల నంపించి భూభువస్స్వర్గాదిభువనములను। శో
ధింపజేసి యెచ్చోటనున్నను దెచ్చిమీకర్పణ మొనర్తు ప్రకటముగ।
ననవినిసంతోష మడరసుగ్రీవుని దటుకుననీవు కౌగిటనుజేర్చి। తప్పకుం
డంగ వాలి నంతకునిపురికి। ననుపుదుననంగ మరియు నయ్యినజుడనియో।
వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౫౨.

వాలిమహాబలవంతుడాతనిజంప నవనినెవ్వారికి సాధ్యంబుగాదు।
కావున దుందుభిఘనకళేబరమొక్క చేతను నీవెత్తి చిత్రగతిగ। నేడు
తాళంబుల నేకబాణంబున నుర్విని బడనేయనోపితేని। ఘనబలుండైన
వాలినిజంపగలవని నామానసమ్మున నమ్మువాడ। ననగనారెండు కార్యం
బులాక్షణంబ। యశ్రమంబుగ జేసితి వౌర నీవు। వరగుణస్తోమ శ్రీపైడి
వాడధామ। రాజసుత్రామ పట్టాభిరామనామ॥ ౫౩.

అంతసుగ్రీవుండు సంతోష మొప్పంగ నినులక్ష్మణుని వెంట గొని
రహస్య। ముగ నేగి కిష్కింధ పొంతగ్రామెడతోట యందలియొకచెట్టు
క్రిందనిమ్ము। గూర్మెండ జెట్టితా గొబ్బునజని వాలి నగరువాకిటనిల్చి
గగనమదర। సింహనాదముజేసి చివ్వకురమ్మని వాలినిబిలచిన గాలరు
ద్రు। డనగనవ్వాలి బిరబిర నరుగుదేర। నిరువురుబెనంగుచుండి రహీన
గతిని। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౫౪.

వారిట్లుపెనగగ్రొవ్వాడిశరంబు చాపంబునసంధించి పటురయ
మున। శాఖామృగేంద్రువక్షము నీవు గురిజేసియేసిన బెనుమంటలెగ

యవాని। యురమందుగాడంగ నుర్వీధరమురీతి నవనిపైనొరిగి గతాసు డయ్యె। నంతసుగ్రీవుండు సంతుష్టచిత్తుడై నినుగొనియాడంగ నిర్జరాళి। కుసుమవర్షంబు లవనిపై గురిసిరపుడు। దుందుభిధ్వానములు దిశల్ గ్రందుకొనియె। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౫౫.

తరువాత వాలికి దహనాదికృత్యముల్ సల్పిసుగ్రీవుండు సంతసమున। దావకపాదసందర్శనంబొనరింప మిత్రజుతోడ సౌమిత్రి నంపి। ముదమొప్పగపిరాజ్యమునకు నర్కజునభిషిక్తునిగాజేసి శ్రీదలిర్ప। మరి యునవ్వాలి కుమారుడంగదు నప్పుడనుపొందయౌవరాజ్యాభిషిక్తుజే యనియమింప నతడట్లుచేసివచ్చె। నంతసుగ్రీవుడెదలోన సంతసించె। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౫౬.

అపుడు వర్షాకాలమగుటను రవిజుండు వేడ్కమీకోనిట్లు విన్నవించె। దేవయిన్వార్షికదినము లేగిన వెన్క వేడ్క ష్వన్వేసు తాన్వేషణంబు। సేయంగ వానరసేనలగొనివచ్చి యఖిలదిక్కులకు నేననుపువాడ। ననగమోదించి నీవనుజునితోగూడి దయకమాల్యవంతంబు జేరి। చింతచేనుండు నంతహేమంతఋతువు। రాగ రవిజుడు రామికాగ్రహముపొడమి। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౫౭.

ఘనబలుండగులక్ష్మణుని బంపనాతడుగ్రమున గిష్కింధాపురంబుజొచ్చి। భానుజుగన్గొని పరుషోక్తులాడంగ మిక్కిలిభయమంది మిత్రజుండు। సవినయమొప్పంగ సౌమిత్రిబూజించి కపిబలంబులతోడ గదలివచ్చి। భక్తితో మీపాదపద్మంబులకుమ్రొక్కి చేతులుజోడించి శిరము నందు। జేర్చివినయవిధేయుడై చిత్తమునకు। నింపుబుట్టంగమరియు దానిట్టులనియె। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౫౮.

అపరాధిగాను మహాప్రభూ వానరసేనరమ్మని వర్తమానమంపి। తత్సేనవచ్చునంచాకరురీక్షింప దడవయ్యెగానజిత్తమునగినుక। విడచిపోవుమటంచు విన్నపంబొనరింప నారవిపుత్రుని గారవించి। సీతను వెదుకంగ శీఘ్రంబుగా వానరులబంపునీవంచు బలుకతరినె। భూమి

యీనిన్నగ్ని వడి భూరిసత్వు। లైనవానరులరు దెంచి రద్భుతముగ। వరగు ణస్తోమ శ్రీపైడిపాడధామ॥ ౫౯.

ఇత్తెరంగున వానరోత్తము లేతేర గాంచి సుగ్రీవుండు గడుముద మున। శతసహస్రవనాటపతులతోవినతుని బటుగలిబూర్వదిగ్భాగము నకు। హనుమదంగదగవాక్షాదులదక్షిణదిశకు సుషేణాదిధీరకపుల। ప శ్చిమదిశకును బల్లిదులగుశతబలిముఖవానరావలి నుదీచి। దిక్కునకుసీ త వెదుకబుత్తెంచి మరియు। వారితో బల్కెనిట్లు ప్లవంగవిభుడు। వరగు ణస్తోమ శ్రీపైడిపాడధామ॥ ౬౦.

కపులారవినుడిమీ కిపుడునేజెప్పిన రీతినిశ్రద్ధతో సీతవెదకి। మ సలకమీరొక్కమాసంబులోపల దిరిగిరావలయును దెంపుమీర। నా రీతిరాకెవ్వడాలస్యమొనరించు నోవానిగూర్రిరంబు గావధింతు। ననిచె ప్పిపంపు నయ్యవసరమందున భవదంగుళీయంబు పవనసుతుని। చేతికిచ్చి ననదియు సంప్రీతినాత। డందుకొనినీకు వందన మాచరించె। వరగుణస్తో మ శ్రీపైడిపాడధామ॥ ౬౧.

కపులాక్షణంబున గదలినానాదిక్కులకునేగి నదులుశైలములు వనులు। పట్టణంబులు చిన్నపల్లెలు మొదలగు స్థలములువెదకి భూతన యనెచట। గానకబూర్వదిగ్భాగమేగినవారు వరుసగాబశ్చిమోత్తరపు దిశల। కేగినవానరులే తెంచి సీతలేదనిజెప్పిరప్పు డయ్యనసుతునకు। నం తదక్షిణదిశకేగి నట్టిపవన। జాదులవనిజవెదకుచు నరిగియరిగి। వరగుణ స్తోమ శ్రీపైడిపాడధామ॥ ౬౨.

పక్షీందుడైన సంపాతిచే వైదేహివృత్తాంతమెల్లను వివరముగ ను। విని మోదమున గపివీరు లంభోనిధితీరంబునకుజేరి వారిరాశి। బొ డగాంచియెవ్వడీ కడలిదాటునటంచు సంశయింపుచునున్న జాంబవంతు। డనిలకుమారుని గనినీవుదక్కంగ నొరులెయ్యదధిదాట నోపరనిన। సం తసంబందె నాహనుమంతుడపుడు। ఇద్దికిష్కింధయనుకాండ మెసగముగి సె। వరగుణస్తోమ శ్రీపైడిపాడధామ॥ ౬౩.

సుందరకాండము.

ఎల్ల వానరులు మహేంద్రపర్వతమెక్కి హనుమంతు నగ్గింప నత డులంక। కేగుటకును నిశ్చయించిశ్రీరామునీపాదంబు లెదనిల్పి బ్రహ్మవి ష్ణు। శంకరులకు మ్రొక్కి చరణముల్ సమముగానుంచి భుజంబులంకించి మేను। బెంచిచెంగుమని కుప్పించినభోమార్గమునకుద్గమించి క్రన్న నజ నంగ। హితమొనర్పంగమైనాక మేగుదేర। వక్షమునదాకె నగ్గిరివార్ధిబ డగ। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౬౪

సురలదిజూచి యచ్చెరువొంది సురసాఖ్యపన్నగాంబనుబంప బ వనసుతుడు। సరభసంబునదాని జఠరాంతరముజొచ్చి తిరిగిపైకే తెంచి సురలువొగడ। జనుచుండి సింహిక యనెడుఛాయాగ్రాహిచే మ్రింగబ డిదాని జీరికెడపి। శతయోజనాయతజలరాశి నవలీల దాటినువేలభూధ రమునందు। నిల్చిలంకాపురము గాంచినీరజాప్తు। డస్తమించినవెన్క న త్యద్భుతముగ। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౬౫.

లంకాపురముజొచ్చి లంకయనక్కసి బరిమార్చిసూక్ష్మరూప ముధరించి। బంగారుమేడల రంగస్థలంబుల సంగీతగృహముల నంగళు లను। గజశాలలను తురంగమశాలలనుమణి రథశాలలనుకోశా రము లధాన్య। శాలల నాయుధశాలలగారాగృహంబుల కేళీగృహంబులం దు। వేసరకధారుణీసుత వెదకివెదకి। కనుగొనంజాలకప్పుడా కపివరుం డు। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౬౬.

పరువడిరావణు పడకటింటికిబోయి కలయనారసిపంక్తికంఠుశ య్య। నొయ్యననిద్రించుచున్న మందోదరిగన్గొని జానకిగాదలంచి। మగు డనాలోచించి మహిజాత యిట్లన్యపురుషులప్రక్కలో బొసగనిద్ర। బో వునే యీకాంత రావణుపత్నియౌ నని నిశ్చయించితా నచటుబాసి। క డురయంబునజని యశోకవనమందు। జేరియచ్చోటవానర శేఖరుండు। వ రగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౬౭.

వెరవొప్ప శింశుపావృక్షమూలంబున ఘనశోకవహ్నిచే గ్రా గుదాని। జెక్కిటగేల్ జేర్చి పొక్కుచు నేడ్చుచు గతినోర్విశయనించి కందు

దాని। గమలంబుపైమందు గప్పిన చందాన జెమ్మటముఖమందు గ్రమ్ము దాని। జడగట్టికేశముల్ మెడలపై జారంగ వేడినిట్టూర్పులు వెడలుదాని। సీతబొడగాంచి వానరసింహుడలరి। శింశుపావృక్షశాఖపై జేరెనపుడు। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౬౮.

పవనజుం డాశింశుపావృక్షశాఖల నొదిగిమనంబున ముదమెలర్ప। జానకినప్పుడు నిదానంబుగాజూచి మనుజేశ్వరుండు జెప్పినవిధంబు। కరములుజరణంబు లురమువక్షంబును కన్దోయినాసిక గర్ణయుగళి। ముఖముకపోలముల్ నఖములు మధ్యంబు దంతముల్ చుబుకంబు కుంతలములు। సమముగానుండె నింకనిస్సంశయముగ। నిదియెజానకియని నిశ్చయించెమదిని। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౬౯.

దశకంఠుడప్పుడు దనుజాంగనలుగొల్వ గామాంధుడై సీతకడకు వచ్చి। సామాదిబహువిధ సాధనంబులచేత బోధింపబోవ నాభూమితనయ। కడుకోపమున మహాకఠినోక్తులాడంగ దనుజేశుడెక్కుడు కినుకబొంది। దనుజాంగనలనెల్ల గనుగొనియిట్లను రెన్నెల్లలోనిది నన్ను గవయ। నొప్పకుండినమీరెల్ల దప్పకుండ। జంపిభక్షింపుడనిచెప్పి చనియె బురికి। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౭౦.

అంత నారాక్షసకాంతలాకాంతను భర్జింపనాసమీపమున నిద్ర। జెందిసత్రిజటబాజెడుకలగనిలేచి రాక్షసాంగనలతో నాక్షణంబ। నెరిగింపవారెల్ల నెక్కుడుభయమంది వైదేహికడ వశవర్తులయి। మ్రొక్కియుక్కడగి కన్మోడ్చినిద్రింపంగ నవనిజగాంచి యప్పవనసుతుడు। రామ సీసేమ మెరిగించి రమ్యమైన। యుంగరంబానవాలుగా నువిదకిచ్చె। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౭౧.

భవదంగుళీయ మాభామినీమణి తనయుత్తమాంగంబునందునిడికొనుచు। బావనితోడదా బడుబన్నములు జెప్పి దుర్లక్షింపుచుండనాతోయజాక్షి। బోధించి మరియదినా భూసుతచేనానవాలు గైకొనియాజ్ఞ వడసెవసము। పెకలించి రాక్షసనికరంబుబరిమార్చ హతశేషులరిగి ద

శాస్యునకును। జెప్పగాగండ్ల నిప్పుకలుప్పతిల్ల। ఘనబలసచివసుతసప్త కంబుబనిచె। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౭౨.

హయమదేభస్యందనారూఢులై మంత్రిసుతసప్తకము దన్ను జుట్టుముట్ట। సరగునదోరణ స్తంభనిక్షిప్తమా పరిఘుంబుగొనుచు వానర వరుండు। సేనలతోడద త్సేనాధిపతులను సమయింపనంత రాక్షసవరుండు। ప్రఘసవిరూపాక్ష ఘాసకర్ణాదుల బంప వారలజంపె బవనసుతుడు। మారుతినిజంప నక్షకుమారునంప। దెంపుతోవాని గపిపతి చంపెనంత। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౭౩.

రావణుండంత సుగ్రతమేఘనాదుని బంపవాడే తెంచి పవనసుతుని। బ్రహ్మాస్త్రిమున బట్టువరిచిరావణుమోాల నిల్పవాయుసుతుండు. నిర్భయముగ। బరుషోక్తులాడంగ బంక్తికంధరు డాగ్రహంబున నప్పుడయ్యానిలసూను। వాలంబుగాల్పింప వాలాగ్ని చేలంక భస్మంబుగాజేసి పటురయమున। జలనిధితరించి నినుగాంచి జనకజాత। క్రమమెఱింగించె సుందరకాండమిదియ। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౭౪.

యుద్ధకాండము.

అనిలసూనుండిట్లు జనకనందనయున్కి జెప్పిన సంతుష్టచిత్తుడవయి। జడనిధినేరీతి గడువవచ్చునటంచు సుగ్రీవునడుగ నాసూర్యసుతుడు। వానరావలిచేత వార్ధిగట్టించెద ననివిన్నవించి చయ్యననతండు। నంగదముఖ్య ప్లవంగవీరులతోడ నినులక్ష్మణుని వెంట గొనిరయమున। వార్ధిచెంతకునే తెంచి వానగాలి। గిరులుగొని తేర బనిచెసుగ్రీవుడపుడు।వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౭౫.

గజగవయగవాక్ష గంధమాదనమైంద జాంబవత్పనస ప్రజంఘనీల। శతబలిద్వివిద కేసరితార దధిముఖశరభ సుషేణాది తరుచరాధి। నాయకుల్ ఘనమైన నగములుగొనివచ్చి చేతికందిచ్చిన జిత్రముగను। నలుడందుకొనివార్ధి నడుమనునైవంగ దెప్పునసీటిపై దేలెగిరులు। సంఘులందున వృక్షపాషాణసమితి। బొందుపరచుచు సురలెన్నదండగట్టె। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౭౬.

వానరులిరీతి వార్ధిగట్టుచునున్న వార్తదా వేగులవారివలన। వినిదశగ్రీవుండు విస్మయచిత్తుడై తనమంత్రివరులు బాంధవులుగొల్వ। బేరోలగంబుండి పెక్కువిధంబుల నాలోచనముసేయు నవసరమున। సరగుననవ్విభీషణుడగ్రజుని కొల్వు కూటంబునకుబోయి సూటిమీర। నన్నపాదంబులకు మ్రొక్కి యర్హపీఠ। మందుగూర్చుండి పల్కెదానన్నతోడ। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౭౭.

అన్న నేనొకమాట విన్నపంబొనరింప గావచ్చినాడ నాగ్రహము విడచి। వినుమనుసీతను నీవు గొనివచ్చినది మొదల్ బహుదుర్నిమిత్తముల్ పట్టణమున। బొడసూపె ననలంబు నొడిగట్టుకొన్నట్లు తెచ్చితీవారాము దేవినీవు। సీత సాక్షాల్లోకమాతగావుననిప్పు డామెనుమరల శ్రీరామునకును। వేగమర్పింపు మట్లు కావింపకున్న। దనుజకులనాశనంబగు ననుచుబల్కె। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౭౮.

ఆమాటలకు నద్దశాస్యుండు కోపించి తమ్మునియురము పాదమున దన్ని। సభవెడలింపంగ సరభసంబున విభీషణుడు మంత్రులతోడ జడధిగడచి। నినుగాంచి వందనమ్మొనరించి రావణుసేత లెరింగింప బ్రీతినతని। కభయంబొసంగి చయ్యనవార్ధిదాటి వానరసేనతో లంక నాల్గుదిశల। జుట్టిముట్టంగ నప్పుడా సుకవిమతుడు। రాక్షసావలినంపెను రణమొనర్ప। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౭౯.

వచ్చినరాక్షసావలితోడ వానరుల్ ఘోరయుద్ధము జేసి వారినెల్ల। వాలంబులనుజుట్టి వడినేలపైగొట్టి కథ తేర్పగా పంక్తికంఠునకును। హతశేషులెరిగింప నాశ్చర్యచిత్తుడై యాక్షణంబున నె ధూమ్రాక్షశోణితాక్షయూపాక్ష మహాకాయకుంభ ప్రహస్తనికుంభ దేవాంతకాది। రాక్షసావలినంప వారాక్షణంబ। హయగజస్యందనాద్యుధులగుచు జనిరి। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౮౦.

ఆరాక్షసానీక మత్యంతగంభీర సింహనాదంబులు చేసికొనుచు। పాశిసముద్గరఖడ్గ భాసురాంకుశవరచ్ఛురికాపరశుచక్ర శూలముఖ్య।

వివిధాయుధములతో వెరువకకపిసేన నుక్కడంపుచునున్న నురుబలా
ఢ్యు। లగు వాయుసుతముఖ్యు లగణితగిరి వృక్షపాణులై యెదిరించి ప్రా
భవమున। రథతురంగమదేభ సారథిపదాతి । చయమునుగ్గాడి రక్షఃకో
క్క క్షణములోన। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౮౧.

అంగదుచేత మహాకాయుఁడీల్గె బ్రహస్తుని నీలుండు హతమొన
ర్చె। దక్కినరాక్షసుల్ తరుచరేంద్రులచేత రణమందు గూలంగరావ
ణుండు। గినుకచే నింద్రజిత్తునుబంప నాతండు చతురంగబలముతో నతు
లశస్త్రాస్త్ర సాధనుఁడైవచ్చి సరభసంబున నాగపాశాస్త్రమేసిన బన్నగాళి।
నిన్నులక్ష్మణు దరుచరానీకమునను। మించి ఖగపతిదూలనపుడు బంధించె
గాదె। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౮౨.

ఏపుమీరగ నారదోపదేశమున నీ వలగరుడాస్త్రంబువలన నా
గ। పాశబంధవిముక్తి బడయసంతట నింద్రజిత్తు లంకకుఁబోవ సత్వరం
గు। రాక్షసాధీశుని రాణి మందోదరి నిని పతిచెంతకేగి వినయమొప్ప। నీ
తులుచెప్పిన నిర్లక్ష్యమొనరించి యుద్ధమొనర్ప సన్నద్ధుఁడగుచు। వచ్చి
నినుదాకి పోరాడి చిచ్చుబోలు। నీశరాగ్నికి సమిధంబు నిలువలేక। వర
గుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౮౩

దివిజారిభీతుఁడై తిరిగిలంకకుఁబోయి కుంభకర్ణుని మేలుకొలిపివా
ని। యుద్ధంబునకుబంప నుద్ధతితోవాఁడు ఘోరభయంకరాకారుఁడగు
చు। ప్లవగవీరులనెల్ల భక్షించుచుండంగ నీచాపనిర్ముక్త నిశితశరము।
వానికంఠముదుంచి నైవంగనతికాయుఁ డనువాఁడువచ్చి నీ యనుజుచే
త। సమరమునఁగూలె సురలెల్ల సంతసింప। నింద్రజిత్తును మరలవానేగు
దెంచె। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౮౪.

మేఘమధ్యమున నమ్మేఘనాదుఁడునిల్చి యలబాణవితతి పుం
ఖానుపుంఖ। ముగ నేఁయగా నప్పుడ గచరుల్ భయమంది నీవెన్కజొచ్చి
ననిరుపమాన। మాయతాస్త్రమ్మున భూధరమ్ముల మాయగావింప దై
తేయుఁడపుడు। భూమికిఁడిగివచ్చి భూరియుద్ధమొనర్ప సౌమిత్రి యప్పు

డు సమరమందు। నాదురాత్మునిజంపె బ్రహ్మాస్త్రముననుః। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౮౫.

హతశేషులగు దైత్యు లతివేగజని రాక్షసేంద్రునితోడ నయ్యింద్రజిత్తు। పాటెరిగించిన బహుదుర్గక్షితాత్ముడై కొంతప్రొద్దుసకు నత్యంతధైర్య। మవలంబనముచేసి బవరంబులోనేను రామునిజంపక రానటంచు। హయమదేభస్యందనాదికచతురంగ బలసమేతంబుగా బయలుదేరి। సురలుబెగడంగ నాహవక్షోణికేగె। ప్రళయకాలుని రీతి నప్పంక్తిముఖుడు। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౮౬.

అప్డుగుచెంచి చయ్యన విభీషణుగాంచి కుటిలాత్మ శత్రువని గూడితివి। మనుజాధమునకు నామర్మంబెరింగించి నక్తంచరాన్వయ నాశనంబు। సేయుచుంటివిగాన శీఘ్రంబునిను మృత్యుగతేర్చెదలయని దక్కకనిపల్కి। కన్నులయందగ్నికణము లుప్పతిలంగ నారిని మోగించి శ్రేష్ఠమనుక। శక్తియును బాణమొక్కటి చాపముననుదొడగిదేవతలదలంగ విడచెనప్డుడు। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౮౭.

పటుగతి శతకోటి బడబాగ్నులొక్కట నొగిగూడివచ్చిన పగిదిదిశలు। క్రమ్ముకొనుచురాగ గాంచిలక్ష్మణుడంత శరణాగతయగు విభీషణునిమనుచుట। ధర్మంబటంచు నాతనివెనుకదోచి తానావచ్చుశక్తికి నడ్డముగను। నిల్వంగ నాశక్తి బల్విడి సౌమిత్రి వక్షంబుగాడిన నాక్షణంబ। కపులహాహారవంబులు గడలుకొనగ। సురలుబెగడొంద మూర్ఛిల్లి ధరణివ్రాలె। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౮౮.

ఈగతిమూర్ఛబోయిన లక్ష్మణునికడ రవిసుతాదులనుంచి రామనీవు। పటురోషమున విల్లుబట్టి పెట్టినమురొ శరపరంపరల నత్యుగ్రతరముగ। సంధించిరావణు సర్వాంగముల గాడనేసి చాపముద్రుంచి గాసిజేసి। రథమునుగ్గాడి సారథినిడొల్లగనేసి హయములబడనేయ నసురవరుడు। నిలువజాలక మూపున నెరులువ్రేల। రయముగా బారి లంకాపురంబుసొచ్చె। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౮౯.

అసురుడీగతిబోర నప్పుడు విల్లెక్కు డించి నీ వనుజునిగాంచి మిగు
ల। విలపించుచుండ వేవేగ సుషేణుండు బరతెంచి సౌమిత్రి పదకరము
లు। పరిశోధనము జేసి ప్రాణమున్నదటంచు నినుదేర్చి శీఘ్రము మయ్యని
లసుతుని। ద్రోణాద్రికంపిన ద్రోణవలోపల గాలనేమి మాయలొనర్ప
గామహోగ్ర। కోపముదయించి కరువలి కొడుకు వాని। గెడపి ద్రోణా
ద్రిదెచ్చెను గడియలోన। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౯౦.

అనిలజుడిట్లు ద్రోణాద్రిదెచ్చిన సంతసించి సుషేణుండు శీఘ్ర
ముగను। దత్పర్వతంబందు దనరిన సంజీవకరణియు సౌవర్ణ్యకరణి మరి
యు। సంధానకరణి విశల్యకరణియు ముఖ్యాదివ్యౌషధంబులు దీసివేగ।
సౌమిత్రికివ్వ నాశ్చర్యమొప్పగ నిద్రజెంది లేచినగతి మందహాస। ముఖ
ముతో లేచి నీకంత మ్రొక్కినతని। బిగియుకౌగిటజేర్చితి ప్రియమొప్ప।
వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౯౧.

కపివరులపుడు లంకాపురంబదురంగ సింహనాదంబులు సేయు
చుండ। విని రావణుండు మహావిభ్రాంతచిత్తుడై చారులచే సమస్తంబు నెరి
గి। శ్రీరాము గెల్తునేరీతిగానని మానసంబున దలపోసి సరభసమున। గు
లగురుండైన శుక్రునియాజ్ఞ బాతాళహోమం బొనర్చుచునున్న తెరని।
తద్విధంబెల్ల నప్పుడా దైత్యవరుని। తమ్ముడెరిగించె భవదీయ సమ్ముఖము
న। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౯౨.

ఘాతకుండగు దైత్యపతి సేయు పాతాళహోమభంగ మొనర్పగా
మహోగ్ర। మూర్తులౌ వాయుజముఖ్యుల నంపింప నేపుగా వారు లంకా
పురంబు। జొచ్చి రావణునందు శోధించి కానక సరమచే నెరిగి మత్సరము
తోడ। బిరబిరజని నికుంభిల కేగియందున్న కావలిదైతేయగణము జంపి।
పంక్తికంఠుని గని వాని బహువిధముల। గాసిజేసిన నించుక గదలడయ్యె।
వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౯౩.

అపుడంగదుడు వేగ నంతఃపురముజొచ్చి రావణుపట్టంపు రాణి
యైన। మందోదరినిగాంచి మహితసాహసమున కేశపాశంబును గేలబ

ట్టి! పులిగోవునీడ్చిన పోల్కెనీడ్చుకపోయి రావణుబ్రోల నారమణిని
ల్చ! నతిదుర్గఖలాత్ముడైన పతినిదానగణితగతుల నిందింప రాక్షసవిభుం
డు! కినుకవొడమంగ ఖడ్గమంకించి వాలి! సుతునిహస్తంబునందునుద్ధతి
నిగొట్టె! వరగుణస్తోమ శ్రీపైడిపాడధామ॥　　　　౯౪.

కపులిట్లు హోమభంగముజేసి యార్చుచునే తెంచి నీతోడ నా
తెరంగు! విన్నవించిరి దైత్యవీరుండు తోకదొక్కిన పామువలె గడు
కినుకవొడమి! యుద్ధసన్నద్ధుడై సిద్ధచారణయక్షసురముఖ్యులడల బ్ర
స్ఫురితహారకేయూర రత్నాంగుళీయక మణికిరీటాదులు వాల్చ దై
త్యాళిగొలువ! శంఖభేరీమృదంగ ప్రశస్తతూర్య! నాదములెసంగవచ్చె
రణంబొనర్ప! వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥　　　　౯౫.

రోషంబుతో ఖడ్గరోముండు వృశ్చికరోముండు మరిసర్పరోము
డగ్ని! వర్ణుడీనల్వురు వారణసైంధవ స్యందనంబులతోడ సమరమునకు!
పొచ్చి విజృంభింప వాయుతనూజుండు ఖడ్గరోమునిబుచ్చె గాలుపురికి!
వాలితనూజుండు శూలనేసెను సర్పరోముని వృశ్చికరోమునీలు! డాహ
వంబునగూల్చె నయ్యగ్నివర్ణు! ప్రాణములు నీవుగొంటివి ప్రాభవము
న! వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥　　　　౯౬.

అంతనారావణుం డంతకాకారుడై దశహస్తములవిండ్లు దాల్చి
యన్య! దశహస్తములబాణతతి బూనిసంధించె నినుమార్కొనంగనీవ
నుపమాన! సాయకంబులువింట సంధించిక్రొండపై వర్షంబుగురియ వడు
వుదోప! భూరిశరంబులు పుంఖానుపుంఖంబుగా బ్రయోగింపుచు నపు
లువొగడ! రావణుని దేహమెల్లను రక్తధార! లుబ్బనేసితివహహా నీ వ
బ్బురముగ! వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥　　　　౯౭.

నీవుభూతలమందు నిల్చిపోరుట రావణుండు రథంబుపై నుండు
టయును! కాంచి దేవేంద్రుండు గ్రక్కునమాతలిచే దివ్యరథమును జి
త్రకార్ము! కంబు నభేద్యమౌకవచంబు నక్షయతూణీరమును భక్తితోడ
నంప! నాదివ్యరథమున కంజలియొనరించి నీవారథము నెక్కి చేవమీర!

గవచముధరించి తత్కార్ముకంబుబూని! యుండగని రావణునికంఠగళం
డెలవిసె! వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౯౮.

ఈరీతిరథమెక్కి యారావణునితలల్ పదియును జేతులు పది
యు బదియు! భువిబడనేయ నద్భుతమొప్ప వెంటనేమొలచె నాచేతు
లు దలలుమగుడ । బోడిమితోడ నిట్లేడహోరాత్రముల్ తలలు జేతు
లుద్రింప దత్క్షణంబ! పుట్టుచుండుటకు నద్భుతమానసుండవై కడకవిభీ
షణు నడుగనాత! డనియె దగ్గర్భమందున నమృతఘటము! గలదదిహ
రింపనేయు మీక్షణమునందె! వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౯౯.

ఆవిభీషణుపల్కు లాలించికడువేగ మనలాస్త్రమేసి యయ్యసు
రగర్భ! మందున్న యమృత మొయ్యన హరింపగజేసి తరువాత మరి
నూట యిరువదేను! పర్యాయములుతలల్ పడనేయగానంత నొక్క శి
రంబుతో నక్కజము! నిల్చియుండగజూచి నీవంతబ్రహ్మాస్త్రమేయ
గానపుడు దైతేయప్రభుడు! కొండరీతిగ రథముపై గూలి సమసె! నెమ్ము
గావాని తేజంబు నిన్ను జేరె! వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౧౦౦.

భువిమీదగురిసిరి పుష్పవృష్టిసురాళి పాడిరి గంధర్వపతులు వే
డ్క! నాడిరి మేనకాద్యప్సరాంగనలెల్ల నతిశీత మలయమారుతము వీ
చె! నంతవిభీషణుం డన్నకైశోకింప నాతనిబ్రీతి నోదార్చి సీత । నచటికి
రప్పించి యగ్నిలోజొరబంచి పూతాత్మయగు మహీపుత్రినపుడు! ప్రీతి
గైకొన్నిపుడక్క నమ్మాతలికిన్ని! బహుమతులొసంగి దివికంత బంపినావు!
వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౧౦౧.

అలవిభీషణుడు నీయాజ్ఞగైకొనిపోయి తనయన్న కపరకృత్య
ములొనర్చి! శుచియైనిశాచర ప్రచయంబుతోడ నీకడకరుదెంచిన గరు
ణతోడ! లక్ష్మణునంపించి లంకాపురంబున కా విభీషణుని పట్టాభిషిక్తు!
జేయించి యాతడిచ్చిన పుష్పకంబుపై జానకీలక్ష్మణ సహితముగను! వెలి
గి సరాకుసులుగపుల్ గొలువ గగన । మార్గమున దాటితివినీవు దుర్గ
మాబ్ధి । వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౧౦౨.

కిష్కింధ గన్గొని కిశాంగనల నెల్ల రావింపుమనగ నా రవిసుతుడు। తారా రుమాముఖ్య నారీసమూహంబు దోడ్తేర వాయుసంతో మొప్ప। సీతకు మొక్కి సంప్రీతితో దివ్యాభరణవస్త్రతతి సమర్పణ మొనర్ప। గైకొని వారల గౌరవంబున నంపుచు తరువాతనల భరద్వాజమహాసి। యాశ్రమముజేరి యచ్చోట విశ్రమించి। యమ్మునీందు్రిడొసన్న విందారగించి। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౧౦౩.

ముందునందిగ్రామమునకు వాయుతనూజు బంపించి నీరాక భరతునకును। దెలుప బర్వంబున జలధిబొంగినభంగి బొంగుచు సాకేతపురమునకును। వార్తనుబంపించు వలనొప్ప దాను నీకెదురుగావచ్చి నీపదములకును। సాష్టాంగమొనరించి సౌమిత్రి నాలింగనముజేసి భక్తి జానకికి మొక్కి। భానుజవిభీషణాదుల బ్రస్తుతించి। ప్రీతి మిము దోడితెచ్చె సాకేతపురికి। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౧౦౪.

పురవాసులెల్ల గుంపులుగట్టుకొని మహామోదిత చిత్తంబుల నెదురుకొనగ। మరియుసుమంత్ర్యాద్య మాత్యవర్గమువచ్చి నయమారనీ దర్శనంబొనర్ప। దల్లులు ముప్వురు నుల్లాస మొప్పంగ నాందోళికారూఢలగుచు రాగ। బట్టణ స్త్రీలుగ్రపంపుటారతులెత్త వసుమతీసురులు దీవనలొసంగ। సానులొకవంక నృత్యముల్ సల్పుచుండ। శుభముహూర్తమునను గోటజొచ్చితౌర। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౧౦౫.

సీతాసమేతుడవై తల్లులకు మ్రొక్కి బంధువర్గము నెల్ల బలుకరించి। సంతసంబున నున్న సమయమందు వసిష్ఠమునివరుండే తేర మోదమలర। నెదురుగానేగి తత్పదకంజయుగళికి భక్తితో బ్రణమిల్లి పాద్యముఖ్య। విధులచేబూజింప వేడ్కనవసుంధరీకాంతుడు దీవించి సంతసమున। మంత్రులకుజెప్పి వేగ సమస్తపుణ్య। నదనదీవారి దెప్పించె ముద మెలర్ప। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౧౦౬.

నవరత్నసింహాసనమునందునిన్నుంచి వామభాగమునందు వసుమతీజ। నుంచిచామరముల నుభయపార్శ్వములందు భరతశత్రుఘ్ను.

యుపట్టివీవ। సౌమిత్రి మాక్తిశచ్ఛత్రం౦బు
ములొత్త । నొకవంక భాగవతోత్తము బట్టంగ బవనతనూజుండు పద
ల్గాగినుతింప। నవ్వసిష్ఠుడు నిన్ను బట్టాభిషిక్తు। జేసె నిదియుద్ధకాండము
చెప్పినాడ। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౧౦౭.

పదధూళిచేరాయి పడతిగా భావించుట భవుకార్ముకముభంగ పరుచు
టయును। భార్గవరాముని పరిభవించుట ఖరదూషణత్రిశిరుల దునుము
టయును । బలశాలి యగువాలి నిల దెళ్ళ నేయుట వనచరావలిచేత
బనులుగొనుట। ఘనమైనవారాశి గర్వం౦బణంచుట నీటిపైగొండలు ని
ల్పుటయును। దేవకంటకులైనట్టి రావణాదు। లనువధించుట దరమె యీ
శునకునైన। వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౧౦౮.

దివిజులుస్వేచ్ఛగా దిరుగంగజాలిరి నిష్ఠలు మునితతి సరుపసా
గె। రవి నిర్భయంబుగా రశ్మిప్రపదొడంగె దేవీసమితిబయల్ దేరగ
లైె। బలవైరి నగరువాకిలిదర్వగాగగలై గిన్నరీ గానంబు వన్నెమీరె। వ
నరాశిమిక్కిలి ధ్వనిసేయగాజొచ్చె భూతజాలంబు నిర్భీతిమసలె। నఖిల
లోకవిద్రావణుడగు దశాస్యు। గదనమున నీవుగూల్చిన కారణమున।
వరగుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౧౦౯.

జయజయ రవివంశజలధిరాకాచంద్ర జయజయ రిపునాగచయ
మృగేంద్ర । జయజయ దశరథక్ష్మానాథవరపుత్ర జయజయ ధారుణీజాక
ళత్ర। జయజయ దైతేయశలభపావకకీల జయజయానవరత సత్యశీల । జ
యజయ దీనవత్సలమానవాధీశ జయజయ రావణసంశయవినాశ । జయజ
యకృపాలవాల దుర్జనవిఫాల। జయజయాశ్రితరక్ష విశాలవక్ష । వర
గుణస్తోమ శ్రీపైడివాడధామ॥ ౧౧౦.

అంగజరిపుధనుర్భంగ సత్కరుణాంతరంగ రాఘవనీకు మంగ
ళంబు। రాజీవభవ దేవరాజాదివిబుధసమాజసన్నుత నీకు మంగళంబు।
మిహిరవంశాంభోధితుహినకరా మహామహితవిక్రమ నీకు మంగళంబు।
మదదైత్యగర్వసీరదమహావాతూల మదనసుందర నీకు మంగళంబు। మ

పట్టాభిరా

నకులవిభూషణా నీకుమంగళంబు
రగుణస్తోమ శ్రీపైడివాడధామ॥

ఇవెదివ్య మిదిభవ్య మిది
ణ్యా మిదిశరణ్యా। మనినేరచించితి నాచంద్ర
గతిలోన। ప్లవనామవత్సర పౌషకృష్ణాష్టమి సరికి నిం
య్యె। క్షితిలోన గేదార సెట్టి కృష్ణమసెట్టి యాభిధేయుని సహా
వలన। నెలమి ముద్రాంకితంబయ్యె నిది సమర్ప। ణంబు నీకిలనొనరించి
నాడ భక్తి॥ వరగుణస్తోమ శ్రీపైడివాడధామ। రాజసుత్రామ పట్టాభి
రామనామ॥

సీతాపతి శుభచరితము। చాతుది బట్టాభిరామ శతకముగ భు
విన్। శ్రీ లోతేటి కులజుడగు। సీతారా యుడు రచించెన్ భక్తిన్॥

పట్టాభిరామశతకము సంపూర్ణము.